క్లుప్తంగా

యువతిని వేధించిన యువకుడికి జైలు

కాజీపేట అర్బన్: యువతిని వేధించిన ఘటనలో యువకుడికి జైలుశిక్ష విధించిన సంఘటన మడికొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. మడికొండ ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ కథనం ప్రకారం మడికొండ గ్రామానికి చెందిన అఖిల్.. అదే గ్రామానికి చెందిన యువతిని వేధించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతడిని కోర్టులో హాజరు పర్చగా, ఏడాది జైలుశిక్ష విధించినట్లు సీఐ వివరించారు.

బాటనీ బీఓఎస్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బాటనీ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ కరుణాకర్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఆయనను విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రణధీర్‌రెడ్డి, దూర విద్యా కేంద్రం సైన్స్ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ వెంకట గోపీనాథ్, పొలిటికల్ సైన్స్ విభాగం అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, స్టూడెంట్స్ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఆశీర్వాదం సన్మానించారు. అలాగే, కేయూ స్పోర్ట్స్‌బోర్డు సెక్రటరీ వెంకయ్య, ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలిపారు.

విచారణకు సిద్ధం

హసన్‌పర్తి: వంగపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో అక్రమాలు జరిగాయని కొంతమంది పాలకవర్గ సభ్యుల ఫిర్యాదుపై చైర్మన్‌తో పాటు మరికొంత మంది సభ్యులు స్పందించారు. తాము విచారణకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈమేరకు వారు డీసీఓను గురువారం కలిశారు. ఔట్ సోర్సింగ్ భర్తీ జరిగిన తీరును వివరించారు. పాలకవర్గ సభ్యుల తీర్మానం మేరకే భర్తీ చేసిన విషయమై డీసీఓకు వివరించారు. తప్పుడు ఫిర్యాదు చేసి, సంఘం ప్రతిష్టను దెబ్బతీస్తున్న సభ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సొసైటీ చైర్మన్ మెరుగు రాజేష్, వైస్ చైర్మన్ రాజుతో పాటు పలువురు డైరెక్టర్లు డీసీఓకు విన్నవించారు.

ఇంటర్ విద్యార్థులకు టెక్‌బీ పరీక్ష

విద్యారణ్యపురి: హనుమకొండలోని కేడీసీలో ఇంటర్ విద్యార్థులకు హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో గురువారం టెక్ బీ ప్రోగ్రాం నిర్వహించారు. ఇంటర్ ఎంపీసీ సెకండియర్ విద్యార్థులు 65 మంది హాజరయ్యారు. పరీక్షల ప్రతిభను కనబర్చిన వారిని ఎంపిక చేస్తారని వరంగల్ డీఐఈఓ శ్రీధర్ సుమన్ తెలిపారు. ఎంపికైన వారికి ఇంజనీరింగ్ విద్య శిక్షణతోపాటు భవిష్యత్‌లో ఉద్యోగ కల్పన కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, హెచ్‌సీఎల్ ప్రతినిధి నరేష్ పాల్గొన్నారు.

హోంగార్డుకు సన్మానం

వరంగల్ క్రైం: దీర్ఘకాలంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోంగార్డును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా జ్ఞాపిక అందించి గురువారం సన్మానించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ సురేష్‌కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్‌ఐ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తినుబండారాల కంపెనీపై దాడి

హసన్‌పర్తి: తినుబండారాల తయారీ కంపెనీపై టాస్క్‌ఫోర్స్ బృందం గురువారం దాడులు చేసి సుమారు రూ.74,280ల విలువైన తినుబండారాలు స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న వాటిని కాకతీయ యూనివర్సిటీ పోలీసులకు సిబ్బంది అప్పగించారు. ఏవీడీ కంపెనీ వివిధ రకాల తినుబండారాలు తయారు చేస్తూ వాటిని నగరంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తోంది. యజమాని రూబెన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి పొందలేదు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించింది. బూందీ, చెకోడి, పల్లీ పట్టీలతో పాటు ఇతర తినుబండారాలు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు, హనుమకొండ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మాజీ, టాస్క్‌ఫోర్స్ పీఎస్సై ఉప్పలయ్య, సిబ్బంది సురేష్, సురేందర్, సాంబరాజును ఏసీపీ అభినందించారు.

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, మంత్రిని కలిసిన నాయకులు

హసన్‌పర్తి: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు కేసీ వేణుగోపాల్, రాష్ట్ర రెవెన్యూ, భవన నిర్మాణ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సాంబయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకుడు అనిల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఇళ్లు ఇవ్వాలి

ఖిలా వరంగల్: దళితవాడల్లో ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల కోరారు. ఈమేరకు ఖిలా వరంగల్ పడమర కోటలోని దళితవాడల్లో గురువారం పర్యటించి దళితుల కష్టాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వందన, మాలతి, దాసు, భాగ్య, అమృతమ్మ, రజిత, ప్రసాద్ పాల్గొన్నారు.

చిట్టడవిలా ఖాళీ స్థలాలు


కాజీపేట ప్రశాంత్‌నగర్‌లో ఏపుగా పెరిగిన తుమ్మచెట్లు


మడికొండలో ఖాళీ స్థలంలో నిలిచిన మురుగు నీరు

ట్రైసిటీలో ఒకటిగా పిలువబడే కాజీపేట పట్టణంలోని పలుచోట్ల ఖాళీ స్థలాలు చిట్టడవిని తలపిస్తున్నాయి. పట్టణ పరిధిలోని పలు కాలనీల్లో ఖాళీ స్థలాలు ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. వాటి నిర్వహణను స్థలం యజమానులు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు, సర్కార్ తుమ్మలు బాగా పెరిగాయి. ఖాళీ స్థలాలు మురుగు నీటితో నిండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. దోమల బెడద అధికమై స్థానికులు వ్యాధులు బారిన పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో చెత్త, వ్యర్థాలు పడేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. ఈ సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

- కాజీపేట

తొలి ముస్లిం టీచర్ ఫాతిమాకు నివాళి


న్యూశాయంపేట: ఫాతిమా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

న్యూశాయంపేట: తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి ఉత్సవాలను వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని మైనారిటీ గురుకులాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలేతో కలిసి మహారాష్ట్రలోని దళితులకు ఫాతిమా విద్యాబుద్ధులు నేర్పారని వక్తలు కొనియాడారు. కార్యక్రమాల్లో ఆర్ఎల్‌సీ టి.శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు భిక్షపతి, నీరజ, నీలిమాదేవి, క్రిష్ణకుమారి, శ్రీపాల, రాజు, శిరీష, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: మహిళల జీవితాల్లో ఫాతిమా షేక్ వెలుగు నింపారని ఏబీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ అన్నారు. ఆమె భారతదేశపు మొదటి మైనార్టీ మహిళా ఉపాధ్యాయురాలు అని అభివర్ణించారు. షేక్ ఫాతిమా జయంతిని కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ నేత కుమార్‌మాదిగ


సమావేశంలో మాట్లాడుతున్న మంద కుమార్

హన్మకొండ: వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల మహా ప్రదర్శన జిల్లా సన్నాహక ప్రదర్శనను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు మంద కుమార్‌మాదిగ పిలుపునిచ్చారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల మహా ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ప్రదర్శన విజయవంతం కోసం ఈనెల 19న హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సన్నాహక ప్రదర్శన నిర్వహించనున్నట్లు మంద కుమార్ తెలిపారు.

కార్మిక భవన్ నిర్మాణానికి కృషి చేయాలి


నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

వరంగల్: ఆజంజాహి మిల్ కార్మికుల యూనియన్ కార్యాలయం కూల్చివేసిన స్థలంలోనే నూతనంగా కార్మిక భవనం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ కూల్చివేసిన స్థలంలో వారు గురువారం నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నకిలీ పత్రాలతో కార్మిక భవన్ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్న నరేష్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, రిజిస్ట్రేషన్‌తో పాటు కాంప్లెక్స్ నిర్మాణానికి ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, చెరువుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణ్, కాళిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి


మొక్క నాటుతున్న వీసీ ప్రతాప్‌రెడ్డి, తదితరులు

కేయూ క్యాంపస్: పర్యావరణ పరిరక్షణ ప్రతీఒక్కరి బాధ్యత అని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎంబీఏ విభాగం ప్రాంగణంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డితో కలిసి గురువారం పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రోజురోజుకు తరిగిపోతున్న అడవులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, అధ్యాపకులు ప్రసాద్, గిరిప్రసాద్, స్వామి, సురేష్, కనకయ్య, రవీందర్, శ్రీనివాస్, సుచరిత, శ్రీలత, సాహితి, ఫిరోజ్, సునీత, మయూరి పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారించాలి


ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హన్మకొండ: జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ముఖేష్ చంద్రకర్ మృతిపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యుడు జనగాం కుమారస్వామితో పాటు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్‌లోని రూ.120 కోట్ల అవినీతిని బయటపెట్టినందుకే ముఖేష్ చంద్రకర్‌ను కాంట్రాక్టర్లు హత్య చేయించారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు, చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ జే.కళ, భారత్ బచావో నాయకుడు గోవు సోమయ్య, పౌర హక్కుల సంఘం నాయకుడు జయంత్, ఆయా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో రామన్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

హన్మకొండ: క్వెస్ట్ గణిత ఒలింపియాడ్‌లో హనుమకొండలోని రామన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ కె.రాజేష్ కుమార్ తెలిపారు. డిసెంబర్‌లో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయని, ఈక్రమంలో తమ విద్యార్థులు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారని వివరించారు. 2 వేలలోపు ర్యాంకులు 150 మంది సాధించగా, 21 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో 100లోపు ర్యాంకులు సాధించారు. పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు, డైరెక్టర్ పురుషోత్తం, ప్రిన్సిపాళ్లు స్రవంతి, రజిత, అధ్యాపకులు అభినందించారు.

కోర్టుకు హాజరైన బీజేపీ నేతలు

హన్మకొండ: వరంగల్ జిల్లా కోర్టుకు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పార్టీ నాయకులు హాజరయ్యారు. 2020లో ప్రభుత్వం అక్రమ కేసు నమోదు చేసి అరెస్టు చేశారని నిరసిస్తూ వరంగల్‌లోని మట్వాడ పోలీసుస్టేషన్ వద్ద రావు పద్మ, బీజేపీ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నమోదు చేసిన కేసు గురువారం విచారణకు రాగా, వరంగల్ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. రత్నం సతీష్ షా, కుసుమ సతీష్, కొలను సంతోష్ రెడ్డి, పాశికంటి రాజేంద్ర ప్రసాద్, జలగం రంజిత్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కందగట్ల సత్యనారాయణ, మాలోతు నాను నాయక్, బైరీ హరీష్ కోర్టుకు హాజరయ్యారు.

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ఎల్కతుర్తి: కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించే స్వామి వారి కల్యాణానికి కొత్తకొండ ఆలయం ముస్తాబు చేశారు. ఈనెల 10న (శుక్రవారం) నాడు ధ్వజారోహణం గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యహవచనం, పంచగవ్య పాశన, అంకురార్పణ, అఖండ దీపారాధన, దీక్షాధారణ, బేరిపూజ, ద్వాత్రింశంత్ అలాపన, ధ్వజారోహణం, తీర్థ ప్రసాద వితరణ జరుపనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. సాయంత్రం 6:40కి (గోధూళి ముహూర్తం) స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుపనున్నట్లు ఆలయ ఈఓ కిషన్‌రావు తెలిపారు. 11న త్రిశూలార్చన, నవకలశార్చన. 12న లక్ష బిల్వార్చన, 13న బోగి పండుగ, 14న సంక్రాంతి బండ్లు తిరుగుట, 15న కనుమ ఉత్సవము, 16న నాగవెల్లి పుష్పయాగం, 17న త్రిశూల స్నానం, 18న అగ్ని గుండాలతో జాతర వేడుకలు ముగియనున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కిషన్‌రావు తెలిపారు.

దేవస్థానం చైర్మన్‌గా చంద్రశేఖర్‌గుప్తా

కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ చైర్మన్‌గా కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను ఆలయ ఈఓ కిషన్‌రావు గురువారం చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ గుప్తా మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేస్టేషన్ పరిధిలోని తాళ్ల పూసపల్లి కేసముద్రం రైల్వేస్టేషన్ల మధ్య రైల్ పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో భద్రపర్చినట్లు జీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు. వివరాలకు 9441557232 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యూజీసీ మార్గదర్శకాలు రద్దు చేయాలి


ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


వరంగల్ ఫోర్ట్ రోడ్డు ఇసుక అడ్డా జంక్షన్‌లో..

కేయూ క్యాంపస్: ఇటీవల తీసుకొచ్చిన యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద గురువారం నిరసన తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకొచ్చిన డ్రాఫ్ట్ (విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అధ్యాపకులు, అకడమిక్ సిబ్బంది నియామకం, పదోన్నతులు కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలోని ప్రమాణాల నిర్వహణ కోసం చర్యలు) -2025ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడారు.

ఖిలా వరంగల్: యూజీసీ మార్గదర్శకాలను రద్దు చేసి యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని ఇసుక అడ్డా జంక్షన్‌లో గురువారం నిరసన తెలిపారు.

పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

హన్మకొండ అర్బన్: నగరంలోని పెద్దమ్మగడ్డ ప్రాంతంలోని జ్యోతిబస్ నగర్ ఫేజ్ -2 కాలనీవాసులో 20ఏళ్లుగా నివాసం ఉంటున్న వారందరికీ వ్యక్తిగత పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున మంజూరు చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ శ్రీపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి, నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్, నాయకులు నవీన్, అభిరామ్, రాజ్, శ్యామ్, రమ, విజయ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతో పిల్లలకు నాణ్యమైన విద్య


పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న రమాదేవి

ఖిలా వరంగల్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందాయని, పిల్లలకు ఆటపాటలతో చక్కటి విద్యను అందిస్తున్నట్లు ఐసీడీఎస్ లక్ష్మీనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ రమాదేవి తెలిపారు. వరంగల్ 39వ డివిజన్ ఏకశిల నగర్‌లోని శాకరాశికుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ సుభాషిణి ఆధ్వర్యంలో పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 నుంచి 5ఏళ్ల లోపు పిల్లలకు పోషకాలు అందజేయాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయ, జ్యోత్స్న, శైలజ, భాగ్యలక్ష్మి, ఆయాలు స్వరూప, కవిత, స్వరూప, మణి, రేణుక, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ


తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు


తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, ప్రతినిధులు


తెలంగాణ జీపీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న హనుమకొండ డీపీఓ లక్ష్మీరమాకాంత్, తదితరులు


కడిపికొండలో పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు

సంక్షిప్తంగా

వయోవృద్ధుల హక్కుల్ని రక్షించాలి

రామన్నపేట: వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ తామందరి బాధ్యత అని వరంగల్ జిల్లా సంక్షేమాధికారి బి.రాజమణి అన్నారు. శ్రీమహాదేవ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. అనంతరం, రాజమణి చేతుల మీదుగా సొసైటీ సభ్యులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ సాంబశివరావు, టీజీఓ నాయకులు ఎ.జగన్ మోహన్ రావు, కోల రాజేష్‌గౌడ్, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్ గోపి, సొసైటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంజీవరావు, ముద్దసారి మల్లిక, కోశాధికారి ఝెలుగం వెంకటమల్లు, కార్యనిర్వాహణ కార్యదర్శి మహ్మద్ దస్తగిర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

వరంగల్ క్రైం: హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం దాడి చేసి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. హనుమకొండలోని సుధానగర్‌లో అనుముల కుమారస్వామి ఇంట్లో పేకాట ఆడుతుండగా సమాచారం మేరకు దాడి చేసి నిందితుల నుంచి రూ.11,610 నగదు, 6 సెల్‌ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ మధుసూదన్ వివరించారు. దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్

కేయూ క్యాంపస్: ఫార్మసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అన్నారు. కేయూ పరిధిలోని వరంగల్ ఉర్సు బైపాస్ రోడ్డులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో 'వైట్ కోట్ సెరిమనీ' వేడుకలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ జయదేవరావు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్‌కుమార్, కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు తాళ్ల వరుణ్, తాళ్ల వైష్ణవి, అధ్యాపకులు బేతి శ్రీనివాస్, సురేందర్, మాధవి, రమ్యకృష్ణ, జ్యోత్స్న పాల్గొన్నారు.

యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి

కేయూ క్యాంపస్: స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు సూచించారు. వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని కేయూ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో భారతీయత వివేకానంద దార్శనికత అనే అంశంపై జువాలజీ సెమినార్ హాల్‌లో గురువారం సదస్సు నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సమావేశంలో ఏబీవీపీ కేయూ అధ్యక్షుడు సాయి, సెక్రటరీ శివ, బాధ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కాజీపేట: ట్రాఫిక్ నిబంధనలపై కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రివీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీఐ నాగబాబు గురువారం అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతను పాటిద్దాం.. ప్రమాదాలు నివారిద్దాం అనే నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు గురించి విద్యార్థి దశ నుంచే తెలుసుకుంటే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామారావు, ప్రిన్సిపాల్ రిజ్వానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్దతు ధర వర్తింపు చట్టం చేయాలి

వరంగల్: అన్ని రకాల పంటలకు 50 శాతం పెట్టుబడి కలిపి మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి డిమాండ్ చేశారు. జనవరి 9న ఇండియా 'డిమాండ్ డే'గా జరపాలన్న ఏఐయూకేఎస్ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ కలెక్టరేట్‌లో ఏఓ పి.విశ్వప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఏఐయూకేఎస్ జిల్లా కోశాధికారి మైదం పాణి, నాయకులు సుధాకర్, సతీష్, ప్రకాష్, రమేష్, నరేష్, వెంకన్న పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో తిరుప్పవై పూజలు

కాజీపేట: కాజీపేట పట్టణంలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుప్పవై పూజలను ఆలయ అర్చకుడు టంటం దయాకరశర్మ గురువారం ప్రారంభించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి సహస్ర దీపాలంకరణ సేవ, విష్ణు లక్ష్మి సహస్రనామ స్తోత్ర పారాయణం, హారతి పూజలు చేశారు. రవీంద్రనాథ్, సునంద, రజిత, గంగుల రాజిరెడ్డి, కల్పన, ఉమారాణి, అరుణ, పూజిత, గాయత్రి, సాయికుమారి పాల్గొన్నారు.

ప్రవీణ్‌కుమార్‌కు అభినందన

కాజీపేట అర్బన్: బాలల పరిరక్షణ విభాగం హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.ప్రవీణ్‌కుమార్‌ను తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ శ్రీనివాసరావు హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో గురువారం సన్మానించారు. హనుమకొండలో కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల అదాలత్ కార్యక్రమం విజయవంతంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రవీణ్‌కుమార్‌ను అభినందించారు.

'అక్రమణలు దాచిపెడుతున్న బల్దియా'

వరంగల్ అర్బన్: బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు నూతన భవన నిర్మాణాలు, అపార్టుమెంట్ నిర్మాణాలు, అనుమతి లేని భవన వివరాలను బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు దాచిపెడుతున్నారని, అడిగినా వెల్లడించడం లేదని వినియోగదారులు ఫోరం జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మున్సిపల్ చట్టాన్ని బల్దియా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు.

డీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ సంఘం నాయకులు

కాజీపేట: కాజీపేట భారత ఆహార సంస్థ ప్రధాన కార్యాలయంలో డివిజన్ మేనేజర్ ప్రఖర్ వర్మను ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏజీఎం ఇందు, సౌత్ జోనల్ జాయింట్ సెక్రటరీ ఐత రాజు, రీజినల్ సెక్రటరీ జగదీష్, హరికిషన్, మమత, ప్రణతి, దీపిక తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ కళాశాలలో ముగ్గుల పోటీలు

కేయూ క్యాంపస్: కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అమరవేణి, లైబ్రరీ సైన్స్‌విభాగం అధిపతి డాక్టర్ రాధికారాణి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి రాధిక, డాక్టర్ ఫణీంద్ర, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.